(సమగ్ర తెలుగు దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDICA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 223 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 26-03 - 2025 పేజీలు : 6

Digital Edition



## ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పూర్తిచేయండి

డిప్యూటీ సీఎం భట్టికి మల్లారెడ్డి వినతి

హైదరాబాద్, : హైదరాబాద్ నగర శివారులో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ వంతెన పనులు ప్రారంభించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోరారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం ఇచ్చారు. 2లో

- కొత్త మంత్రులు వస్తున్నారు..

# విస్తరణకు గ్రీన్ సిగ్నల్

## 3న ముహూర్తం



- అదే రోజు ప్రమాణ స్వీకారం
- మొత్తం ఆరు స్థానాలు ఖాళీలు..
- నాలుగైదు స్థానాలు భర్తీ చేసే చాన్స్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో కేవలం నాలుగైదు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు సేకరించింది. 2లో



## టీచర్ ఉద్యోగాల భర్తీపై మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్ : ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. 2లో




## వర్షాకాలం సమస్యలపై హైడ్రా

## జీహెచ్ ఎంసీ దృష్టి:అధికారులతో కమిషనర్ల సమీక్ష

సమన్వయంతో సమస్యలకు పరిష్కారం
హైడ్రా : జీహెచ్ ఎంసీ కమిషనర్ల సమావేశం
కమిటీలు వేసి ఇబ్బందులను అధిగమించేందుకు చర్యలు
అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై ఇరు విభాగాలు సమీక్ష.

హైదరాబాద్ : వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్ కె. ఇలంబర్తి మంగళవారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. 2లో




## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

హైదరాబాద్: ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజాలో నెలకొల్పిన నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగిస్తూ జీఓ జారీ చేసింది. ప్రభుత్వం ఎక్సైజ్, పర్యాటక శాఖలతో సంప్రదింపులు జరిపిన తర్వాత నీరా కేఫ్‌ను పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ చేసింది. 2లో

# టన్నెల్‌లో మరో డెడ్‌బాడీ

నిర్ధారించిన అధికారుల బృందం



అచ్చంపేట, మార్చి 25 : దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నందు 33వ రోజు మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్ నందు సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి.



## ఒకే దేశం-ఒకే ఎన్నిక..

# జేపీసీ గడువు పొడిగింపు..!

ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. 2లో



## కోనోకార్పస్ మొక్కలు వెంటనే తొలగించాలి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్,: హరితహారంలో భాగంగా పెట్టిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి.

### రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్..

# కేబినెట్‌లో కొత్తగా నలుగురికే ఛాన్స్..?



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో కేవలం నాలుగైదు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు సేకరించింది. కొత్త మంత్రులు ఏప్రిల్ 3న ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. మంత్రివర్గంలో కొత్తగా ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశాలున్నాయి. బీసీల్లో శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్‌కు చోటు లభించే ఛాన్స్ ఉన్నది. ఎస్సీల్లో చెన్నూ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మైనారిటీల్లో అవకాశం ఇస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌ను మంత్రి పదవి వరించే అవకాశం ఉంది.

తెలంగాణలో 2023 చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత డిసెంబర్‌లో సీఎంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులుగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు గవర్నర్ ప్రమాణం చేయించారు. అప్పటి నుంచి మళ్లీ మంత్రివర్గ విస్తరణ జరుగలేదు. దాదాపు 16 నెలలుగా మంత్రి వర్గంలో ఖాళీలు ఉన్నాయి. తాజాగా మంత్రివర్గ విస్తరణ కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గంలోకి ఎవరెవరిని తీసుకోవాలనే దానిపై పార్టీ అధిష్టానంతో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో ఢిల్లీలో సోమవారం కీలక సమావేశం నిర్వహించగా.. రాష్ట్ర నేతలు హాజరైన విషయం తెలిసిందే.

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

హైదరాబాద్: ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజాలో నెలకొల్పిన నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగిస్తూ జీఓ జారీ చేసింది. ప్రభుత్వం ఎక్సైజ్, పర్యాటక శాఖలతో సంప్రదింపులు జరిపిన తర్వాత నీరా కేఫ్‌ను పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ చేసింది. దీంతో ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలాఉంటే%ా% సుమారు రూ.12 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో నీరా కేఫ్‌ను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈత మొద్దులు, తాటిమొద్దులపై కూర్చోడానికి వీలుగా సీట్లను డిజైన్ చేశారు. వాటిపై కూర్చుని ముచ్చట్లు చెప్పుకుంటూ నీరా తాగడానికి ఇక్కడికి జనాలు వస్తుంటారు. ఇక్కడి ఫుడ్ స్టాల్‌లో తెలంగాణ వంటకాలను సైతం వడ్డిస్తారు. గీతకార్మికుల అస్తిత్వానికి ప్రతీకగా ఈ నీరాకేఫ్ ఉంది. ఇతర పానీయాలతో పోల్చితే నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదనేది వైద్య నిపుణుల మాట.

## కోనోకార్పస్ మొక్కలు వెంటనే తొలగించాలి : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్,: హరితహారంలో భాగంగా పెట్టిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మంత్రులు ఆయా శాఖల పద్దులను ప్రవేశపెట్టారు. వీటిపై శాసనసభలో చర్చ జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ హయాంలో 200 కోట్ల చెట్లను పెట్టామని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అటవీ ప్రాంతం ఏడు శాతం పెరిగిందని తెలిపారు.

దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో హరితహారంలో భాగంగా 200 కోట్ల మొక్కలు నాటామని చెబుతున్నారని, అందులో ఆక్సిజన్ పీల్చి కార్బన్ డై ఆక్సైడ్ వదిలే హానికరమైన కోనోకార్పస్ మొక్కలు కూడా ఉన్నాయని తెలిపారు. వాటి మీద కనీసం పిచ్చుకలు కూడా వాలడానికి ఇష్టపడవని చెప్పారు. దీనికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. అవి కొన్ని మొక్కలు మాత్రమే కలిశాయని, పెరిగిన 7 శాతంలో అవి తక్కువేనని చెప్పారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ.. కొన్ని కాదు.. పెద్ద మొత్తంలో అవే ఉన్నాయని, హైవే రోడ్ల వెంట, డివైడర్లపై కూడా అవే ఉన్నాయని చెప్పారు. అలాగే ప్రభుత్వం వాటిని వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సభాపతి సూచించారు.

### వర్షాకాలం సమస్యలపై హైడ్రా జీహెచ్

# ఎంసీ దృష్టి:అధికారులతో కమిషనర్ల సమీక్ష

**సమన్వయంతో సమస్యలకు పరిష్కారం**
**హైడ్రా : జీహెచ్ ఎంసీ కమిషనర్ల సమావేశం**
**కమిటీలు వేసి ఇబ్బందులను అధిగమించేందుకు చర్యలు**
**అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై ఇరు విభాగాలు సమీక్ష.**



హైదరాబాద్ : వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్ , కె. ఇలంబర్తి మంగళవారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తో పాటు.. హైడ్రా, జీహెచ్ ఎంసీ విభాగాలతో కలసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు. అలాగే వర్షాకాలంలో వరద ముప్పు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడడానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ ఎంసీ అధికారులతో కమిటీలు ప్రాంతాలవారీ వేయాలన్నారు.

ఈ రెండు కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశమై.. సమన్వయంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని మనం తెలుసుకోవడమే కాకుండా.. ఆయా ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పించాల్సినవసరం ఉందని భావించారు. ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి.. వారిని అప్రమత్తం చేయాలని నిర్ణయించారు. నిబంధనలు ఏం చెబుతున్నాయి.. వాటిని నివాసితులు, వాణిజ్య సముదాయాల యజమానులు పాటిస్తున్నారా.. అనేది తరచూ తనఖీలు చేయాల్సినవసరాన్ని గుర్తుచేశారు.

నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు.. అక్కడ పరిస్థితి ఎలా ఉంది.. వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం.. కల్వర్టులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి.. వరద నీరు దగ్గర్లో చెరువుకు చేరేలా చూడాలని సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని భావించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే.. పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ జవాబుదారి వ్యవస్థను రూపొందించినప్పుడే వరద ముప్పుతో పాటు.. అగ్ని ప్రమాదాలను నివారించగలమన్నారు.

## ఒకే దేశం-ఒకే ఎన్నిక.. జేపీసీ గడువు పొడిగింపు..!

ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారు.

మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, మనీశ్ తివారీ, ప్రియాంక గాంధీ, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రాతో పాటు పలువురు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో ఇప్పటికే న్యాయ నిపుణులతో కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏపీ షా కమిటీ ఎదుట హాజరైన అభిప్రాయాలను తెలిపారు.

## మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవ.. బ్రిడ్జి నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేసిన భట్టి విక్రమార్క

ఘట్‌కేసర్, మార్చి 25: మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులకు నిధులు మంజూరయ్యాయి. అర్ధాంతరంగా పనులు నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల నిమిత్తం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.50లక్షలను మంజూరు చేశారు. దీనిపట్ల ఘట్‌కేసర్ జేఏసీ, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాజీ మంత్రి మల్లారెడ్డినికి కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కను మల్లారెడ్డి కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. రూ.50 లక్షలను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

నిధులు మంజూరు చేయడం పట్ల భట్టి విక్రమార్క, మల్లారెడ్డికి ఘట్‌కేసర్ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవతోనే బ్రిడ్జ్ నిర్మాణం 80 శాతం పూర్తయిందని తెలిపారు. తన సొంత నిధులను కూడా బ్రిడ్జ్ నిర్మాణానికి కేటాయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు సహకారం అందిస్తారని జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీచర్ ఉద్యోగాల భర్తీపై మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్ : ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం వెలికితీత.. ఇంజినీర్ మనోజ్‌కుమార్‌గా గుర్తింపు



అచ్చంపేట, మార్చి 25 : దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నందు 33వ రోజు మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్ నందు సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు.

రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. వారికోసం కేంద్ర రాష్ట్ర సంస్థలకు చెందిన అనేక విభాగాల రెస్క్యూ సిబ్బంది రాత్రింబవళ్లు మూడు షిఫ్టులుగా అన్వేషణ చేస్తున్నారు. సహాయక చర్యలకు అనేక అడ్డంకులు వస్తున్న వాటిని అధిగమిస్తూ మృతదేహాల వెలికితీతకు శాయశక్తుల శ్రమిస్తున్నారు. 8 మందిలో 16వ రోజు గురుపత్ సింగ్ మృతదేహం లభ్యం కాగా బయటకు తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగుతుండగా ఈ రోజు రెండో కార్మికుడి మృతదేహం కనిపించింది. మిగిలిన ఆరుగురి మృతదేహాల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## యూనిట్ ఒకటి....180 మంది ధరఖాస్తులు

## వికలాంగుల రుణం కోసం భారీ సంఖ్యలో హాజరు.



నేలకొండపల్లి మార్చ్ 25 ప్రజా వేదిక ప్రతినిధి

దివ్యాంగుల రుణం కోసం అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు నిర్వహించిన లాటరీ కార్యక్రమం కు భారీ సంఖ్యలో దివ్యాంగులు హాజరైయ్యారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు చెందిన దివ్యాంగులు వందల సంఖ్యలో ఉన్నారు. కానీ ప్రభుత్వం రూ.50 వేల యూనిట్ రుణం కేవలం మండలానికి ఒకటి మంజూరు చేశారు. అది కూడ లాటరీ పద్ధతిలో ఎంపిక చేసేందుకు మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ను నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి 180 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కాగా 124 మంది లాటరీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిలో ముగ్గురు దివ్యాంగులను ఎంపిక చేసి జిల్లా అధికార యంత్రాంగం కు పంపినట్లుఎ మండల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవోకవిత, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, సూపర్వైజర్ లక్ష్మికుమారి, ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ దీపికలు ముందస్తు అరెస్ట్



నేలకొండపల్లి మర్చి 25 ప్రజావేదిక బ్యూరో

తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన హైద్రాబాద్ లో జరిగే మహాధర్నా కార్యక్రమం కు వెళ్లకుండా మంగళవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గ్రామదీపికల సంఘం జిల్లా నాయకురాలు రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడారు... అక్రమ అరెస్టతో ప్రజా ఉద్యమాలను అణిచివేయలేరని గుర్తుంచుకోవాలని అన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే గ్రామదీపికల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు గుత్తికొండ రాణి, రమాదేవి, రేణుక, రూప తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపురంలో చెరువు సీతారామారావు, పార్థివ దేహానికి నివాళులర్పించిన వున్నం బ్రహ్మయ్య..



నేలకొండపల్లి మర్చి 25 ప్రజావేదిక బ్యూరో

నేలకొండపల్లి మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్వో చెరువు సీతారామారావు, అకస్మాత్తుగా మరణించగా నేలకొండపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఖమ్మం డి సీ యం యస్ డైరెక్టర్ నాగ బండి శ్రీనివాసరావు, వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబసభ్యులకు మనోదైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కామదన ప్రవీణ్, చెరువు నరసింహారావు భూక్య వెంకటేశ్వర్లు, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కోదాడ, మార్చి25: ప్రజా వేదిక ప్రతినిధి



కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్%-%బొజ్జగూడెం గ్రామ శివారులో రహదారిపై వాటర్ ట్యాంకర్ ను ఇనోవా కారు ఢీకొన్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్‌కు చెందిన అమ్మిరెడ్డి పద్మ (32), నంద్యాల ఉపేందర్‌రెడ్డి, వేపుల సింగారకు చెందిన సోము కృష్ణారెడ్డి(43) , గోపిరెడ్డి బ్రహ్మ రెడ్డి, ఖమ్మంలో ఒక కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్న వాహనం ఖమ్మం%-%కోదాడ జాతీయ రహదారిపై లారీ వాటర్ ట్యాంకర్‌ను వెనుక నుండి ఢీకొన్నట్లుగా స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో సోము కృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి పద్మలు మృతి చెందగా నంద్యాల ఉపేందర్ రెడ్డి, గోపిరెడ్డి బ్రహ్మారెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయి.. మృతదేహాలను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు.

## అసెంబ్లీలో విద్యారంగంపై

# ప్రసంగించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వరావుపేట ( మార్చి 25 ) ప్రజా వేదిక:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట, నియోజకవర్గం శాసనసభ సభ్యులు జారే, ఆదినారాయణ. అసెంబ్లీలో విద్యారంగంపై మాట్లాడుతూ విద్యార్థుల చదువులను విద్యార్థుల భవిష్యత్తును ఒక పాట రూపంలో పాడడం జరిగింది. విద్య అనేది సమాజంలో చాలా అవసరం అని విద్య వ్యక్తి యొక్క. సామాజిక, సాంఘిక, ఆర్థిక ,పరిస్థితులను. సమతుల్యము చేస్తుందని వివరించారు అదే విధంగా విద్య మనిషికి సింహపు పాల వంటిది అనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చెప్పిన విషయాన్ని మరి యొక్క సారి అసెంబ్లీలో జారే. ఆదినారాయణ, అన్నారు విద్య సింహం యొక్క గర్జన లాంటిది అని. పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యపై తీసుకున్నటు వంటి. మంచి నిర్ణయం పట్ల సీ,ఎం రేవంత్ రెడ్డికి, ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ఉన్నటువంటి. గురుకుల భవనాలను. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే గురుకుల భవనా ల సంఖ్యను పెంచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని. అసెంబ్లీలో ప్రసంగించారు, విద్యా విషయంలో నాలుగవ తరగతి మొదలుకొని ఇంటర్నేషనల్ విద్యా విధానాన్ని చేపట్టే విధంగా రూప కల్పన. చేపడుతున్నాము అని తెలియ పరిచారు, రాష్ట్రంలో విద్యా విధాన రూపు రేఖలను మార్చడానికి కొత్తగా విద్య కమిషన్ ఏర్పాటు చేసి దాని పై అధ్యయనం చేపడుతాం అని వ్యాఖ్యానించారు నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2021, కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్తగా 21 వేల, టీచర్లకు ప్రమోషన్ ఇవ్వడం జరిగింది అలాగే 31 వేల, మంది ఉపాధ్యాయులను ట్రాన్స్ఫర్స్ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యార్థులు ను దృష్టిలో పెట్టుకొని డీ.ఎ.స్సీ ద్వారా 1162 మంది ఉపాధ్యాయులను విధి నిర్వహణలో నియమించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి, మండలంలో ఎం.ఈ.ఓ లను సరైన ఇన్చార్జ్ లు గా ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ను క్రీడా రాష్ట్రంగా కూడా పిలవడం జరుగుతుంది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాలలో,క్రీడా మైదానాలు ఎర్పాటు చేసినప్పటికి అందులో కొన్ని కొన్ని మైదానాలు సరైనవి గా లేకపోవడం వాటిని కూడా చక్కటి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు. చేయవలసిందిగా, కోరుతున్నాము. క్రీడ మైదానాల వలన విద్యార్థులు చక్కటి క్రీడా కారులుగా తయారు అవుతారు, అలాగే క్రీడాకారులు తమ యొక్క క్రీడలను. పెంపొందించుకుంటారు. అని ఎమ్మెల్యే. జారే, ఆదినారాయణ అసెంబ్లీలో ప్రసంగించారు.

## ప్రమాదవశాత్తు బొడ్రాయి ధ్వంసం. ఐజాక్ మిషన్ ను అడ్డగించిన గ్రామస్తులు. పోలీసులకు ఫిర్యాదు తో గ్రామంలో వివాదం.

నేలకొండపల్లి మర్చి 25 ప్రజావేదిక బ్యూరో



బొడ్రాయి ధ్వంసం ఘటన చిలికి చిలికి గాలి వానగా మారింది. ఐజాక్ యంత్రం ను అడ్డగించి... అదుపులోకి తీసుకోవటంతో...గ్రామ పెద్దల పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయటంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామంలో సీసీ రోడ్లు ను నూతనంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో బొడ్రాయి లో ఐజాక్ మిషన్ తగిలి ప్రమాదవశాత్తు బొడ్రాయి దెబ్బతిన్నది. కాగా గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేశారు. బొడ్రాయి ఘటన ను మాట్లాడే వరకు పనులు చేయవద్దని గ్రామస్తులు అంతా కలిసి ఐజాక్ మిషన్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఐజాక్ కు చెందిన కాంట్రాక్టర్ గ్రామ పెద్దలపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని విచారించారు. విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున ఘటనా స్థలం కు తరలివచ్చారు. పోలీసుల తో వాగ్వివాదం కు దిగారు. బొడ్రాయి ని ద్వంసం చేసిన విషయం పై గ్రామస్తులతో కలిసి మాట్లాడదామని చెప్పి... కొంత మంది మాటలు విని గ్రామ పెద్దల పై పోలీసులకు ఫిర్యాదు చేయటమేమని గ్రామస్తులు మండిపడ్డారు.

ఆరుపులు, కేకలతో ఉద్రిక్తత పరిస్థితి లు నెలకొన్నాయి. బొడ్రాయి సమస్య ను చర్చించి గ్రామస్తుల అంగీకారం పొందే వరకు ఐజాక్ మిషన్ ను విడిచేది లేదని గ్రామస్తులు తెల్చి చెప్పారు. దీంతో పోలీసులు వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, వివిధ పార్టీల నాయకులు బోయిన బలరాం, తీగ రమణయ్య, బోయిన వేణు, వెన్నబోయిన శ్రీనివాసరావు, సూరేపల్లి రామారావు. షేక్ హుస్సేన్, తీగ రాములు, నాగబ్రహ్మం, వెంకటేష్, వేణు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

– కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి.

– అనంతగిరి మార్చ్ 25 ప్రజావేదిక ప్రతినిధి



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగానే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం అనంతగిరి మండల అభివృద్ధిలో భాగంగా బొజ్జగూడెంతండా గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ.5 లక్షల నిధులతో వారు నాయకులతో కలిసి సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభివృద్ధికి ఎక్కడా రాజీ పడడం లేదని,అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.పద్మావతి రెడ్డి నాయకత్వంలో అనంతగిరి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల ఉపాధ్యక్షులు ధరావత్ కృష్ణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,సీనియర్ నాయకులు డేగా కొండయ్య,మాజీ వైస్ ఎంపీపీ రామా,బొజ్జగూడెంతండా గ్రామ శాఖ అధ్యక్షులు ధరావత్ సైదులు,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు,సూక్య నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజీవ్,గ్రామ సీనియర్ నాయకులు బలరాం,కాంతారావు,వెంకటేశ్వర్లు,రెడ్యానాయక్,రఘు,శంకర్,రాజేష్,బాలాజీ,మ తృ,గ్రామ కార్యదర్శి,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేర్పుల.లాలు(లాల్ పాండు)ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం మార్చి 20 ప్రజావేకం బ్యూరో :



ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం కి చెందిన లాలు(లాల్ పాండు) ఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు.వెంకట నారాయణ,ఉపేందర్, కళ్లెం. శేశిరెడ్డి ,రమేష్,సురేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ భేటీల ముసాయిదా కమిటీ సభ్యుడిగా

# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**-అభినందనలు తెలియజేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

ఖమ్మం మార్చి 25 ప్రజావేదిక ప్రతినిధి

గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఏప్రిల్ 8,9 తేదిల్లో నిర్వహించబోయే ఏఐసీసీ సమావేశాలకు కాంగ్రెస్ అధిష్టానం ముసాయిదా కమిటీని నియమించింది..ఈ కమిటీ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి అదిష్టానం అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తు..భట్టి విక్రమార్కకి శాలువాతో ఘనంగా సన్మానించి. అభినందనలు తెలిపారు..

# నిరుపేదలకు ఆపద్బాంధవుడు సయ్యద్ ఇమామ్

**మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ**

**రంజాన్ సందర్భంగా కులమతాలకు అతీతంగా వెయ్యి మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ**

తిరుమలాయపాలెం మార్చి 25 ( ప్రజా వేదికన్యూస్)

ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంలో సయ్యద్ ఇమామ్ ముందు వరుసలో ఉంటాడు తన సొంత తండ్రి పేరు మీద హాల్ హాజ్ మదర్ సాహెబ్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆపద్బాంధవుడు లాగా తన వంతు సహాయం అందిస్తూ వారికి చేదోడువాదులుగా ఉంటూ ఎంతోమంది మేధావుల రాజకీయ నాయకుల అధికారుల మన్ననలను మనలను మనలను సొంతం చేసుకున్నాడు ఆయనే సయ్యద్ ఇమామ్ మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీ శివారు జింకల గూడెం గ్రామానికి చెందిన సయ్యద్ ఇమామ్ చిన్నతనంలోనే తన తండ్రి కష్టపడి సయ్యద్ ఇమామ్ ను చదివించాడు ఆయన బాల్యం మండల పరిధిలోని జల్లేపల్లి స్కూల్లో విద్యాభ్యాసం నిర్వహించగా అనంతరం హైదరాబాదు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తనదైన ముద్ర వేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగాడు ఎంత ఎదిగిన జన్మనిచ్చిన తల్లిదండ్రుల సొంత ఊరు విద్యాభ్యాసం నేర్పిన పాఠశాలను మర్చిపోకుండా తన తండ్రి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు నిరుపేదలకు తన వంతు సహకారం అందిస్తూ వస్తున్నాడు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వరదలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా పూర్తిగా ఆకేర్ వరద ఉధృతిలో గ్రామం పూర్తిగా కొట్టుకుపోగా నిరాశయులుగా ఉన్న రాకాసి తండా ప్రజలకు తన వంతు సహాయంగా మొదటిసారిగా వారిని గుర్తించి నిత్యవసర సరుకులు పంపిణీ చేయగా ఆయనను ఆదర్శంగా తీసుకున్న ఎంతోమంది స్వచ్ఛంద



సంస్థలు వారికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సంవత్సరం మండల పరిధిలోని సుమారు 1000 మందికి తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ పేద ప్రజలకు ఆపద్బాంధవుడుగా నిలిచాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ హాజరై నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ఉన్నత స్థాయి కలిగి ఉన్న కొంతమందికే సేవా దృక్పథం కలిగి ఉంటుందని అలాంటి కోవకు చెందన సయ్యద్ ఇమామ్ ను ఆయన ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి చింత వీరారెడ్డి గ్రామ పెద్దలు సయ్యద్ పెద్ద మదర్ సాహెబ్ మండల మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సైదా సిపిఎం నాయకులు షేక్ ఇమామ్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇమామ్ మాజీ సర్పంచ్ కరీం ట్రస్ట్ కో చైర్మన్ సిలార్ షేక్ ఖాసిం రాజ్వి సయ్యద్ కాసిఫ్ టిఆర్ఎస్ నాయకులు షేక్ చందు కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం మండల కాంగ్రెస్ నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి సయ్యద్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.


# మండలంలో ఉన్న ప్రజా సమస్యలను తీర్చండి...

**-కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల ను అమలు చేయాలి**

**-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన, తహశీల్దార్ కు వినతిపత్రం**

మిర్యాలగూడ, మార్చి 25, :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామిలను అమలు చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పాల్గొని, మాట్లాడారు. గత వారం రోజుల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగిందని, ఈ సర్వేలో పలు ప్రజా సమస్యలు సిపిఎం పార్టీ గుర్తించినట్లు తెలిపారు. దానిలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మ భరోసా, ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్స్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇంతవరకు కొంతమందికే మాత్రమే వర్తించడం జరిగింది మిగిలిన కొంత మందికి ఇంతవరకు పై పథకాలు ఒకటి కూడా వర్తింప చేయలేదని అన్నారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులు ఇంతవరకు ప్రారంభం కాలేదు ఆయన చోటా కనీస వసతులు కూడా లేకుండా పనులు ప్రారంభించారని, అక్కడ పని చేస్తున్న కూలీలు చాలా ఇబ్బందులు



పడుతున్నారు ఆరోపించారు. మండలంలో పెండింగ్ లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే పూర్తి చేసి, రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువత యువకులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. గురుకులలో మరియు కస్తూరిబా గాంధీ పాఠశాలలలో నాణ్యమైన విద్య అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలో ఒక గ్రామానికి మరొక గ్రామానికి వెళ్లి లింకు రోడ్లను చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటిని బీటీ రోడ్లను ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య సెంటర్ ను 50 పడకల ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలని, పై సమస్యలన్నీ కూడా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ప్రాంతంలోని ప్రజలను సమీకరించి సమరశిల ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్, సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, కోటిరెడ్డి, మట్టారెడ్డి, విజయ్, కాంతారావు, దుర్గయ్య, శాంతమ్మ, సుభాని, మట్టయ్య, శ్రీహరి,పాల్గొన్నారు.

## మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలి

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..



ఖమ్మం మార్చి 25 ప్రజావేదిక బ్యూరో :

ఖమ్మం సబ్సిడీ రుణాలు అందించి, నకిలీ విత్తనాల విక్రయాలను నియంత్రించాలిలోక్ సభలో 377 నిబంధన కింద కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రిని కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖమ్మం.తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో మిరప పంట అత్యధికంగా సాగవుతోందని.. అయితే రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు 377 నిబంధన కింద మిర్చి రైతుల పక్షాన పలు అంశాలను ప్రస్తావించారు.ఆ వివరాలు ఇలా.దేశంలో మిర్చి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రభాగంలో ఉంది. గతేడాది 12.43 లక్షల హెక్టార్లలో మిర్చి సాగు చేయగా 48.29 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ఖమ్మం, వరంగల్ మరియు మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సాగవుతోంది. తెల్లదోమ, విల్ట్ మరియు ఆకు ముడత వంటి తెగుళ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అధిక ఖర్చులతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులు, మధ్యవర్తుల దోపిడీతో నష్ట పోతున్నారు. వర్షాభావం, సరైన నీటిపారుదల సదుపాయం లేక, కల్తీ విత్తనాలు, కార్మికుల కొరత, అధిక వ్యయంతో రైతులపై ప్రభావం పడి.. అప్పుల పాలవుతున్నారు.కేంద్ర ప్రభుత్వం స్పందించి..చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టి, సబ్సిడీలు అందించడం, మద్దతు ధర కల్పించడం, నిల్వ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడం.. వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

## ఆశాలను అరెస్టు చేయడం అన్యాయం న్యాయమైన వారి సమస్యలను తక్షణమే వరిష్కరించాలి



కోరుట్ల,మార్చి 25 :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు రు.18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తయినవారికి ప్రమోషన్ సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం, ఆదివారంతో పాటు, పండుగలకు సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పనిభారం తగ్గింపు, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం మంగళవారం రోజున'ఛలో హైదరాబాదు కార్యక్రమానికి వేళ్ళిన ఆశా వర్కర్లపై పోలీసులు దాడి చేయడం, అమానుషంగా అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. వెంటనే ఆశా వర్కర్లతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నది. పోలీసులతో ఉద్యమాన్ని ఆపాలనుకుంటే ఈ ఉద్యమం ఉ ధృతంగా ముందుకొస్తుందని, ఆశా వర్కర్లకు ఆ చరిత్ర ఉన్నదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది. అరెస్టై ఓయూ అంబర్పేట్ పోలీస్ స్టేషన్లలో ఉన్న ఆశాలను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, ఆశయ్య, రాష్ట్ర నాయకులు డీజీ నరసింహారావు, కె రమేష్ కలిసి వారికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ

ఆశాలకు అంతకంతకూ పని భారం పెరుగుతున్నది. కానీ వేతనం కేవలం రు.9700లు మాత్రమే ఇస్తున్నది. కనీస జీవనానికి కూడా ఇది సరిపోదు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అందోళనా కార్యక్రమాలు, అధికారులకు వినతిపత్రాన్ని, కోరుట్ల అర్టిఓ కార్యాలయాల ముట్టడి చేసారు. ఆశా వర్కర్లు వారి న్యాయమైన వేతనాన్ని చెల్లించాలని వారి డిమాండ్లను తెలియజేయడానికి హైదరాబాద్ వచ్చిన ఆశ వర్కర్లను అరెస్టు చేయడం అమానుషమని దీనికి నిరసనగా కోరుట్ల తాసిల్దార్ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపిన కోరుట్ల మండల ఆశా వర్కర్లు బి పద్మ ఏ విజయ వి స్వప్న ఎం పద్మ జి లక్ష్మి జి లక్ష్మి ఎం వనిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు